క్లుప్తంగా

నేడు మేకా ప్రతాప్ ప్రచారం

ఆగిరిపల్లి: వైఎస్సార్ సీపీ నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఆదివారం ఉదయం వడ్లమాను, చొప్పర మెట్ల, అమ్మవారిగూడెం, నరసింగపాలెం, తోటపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



చాట్రాయి: అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని ఎన్నికల పరిశీలకులు టి.జోర్డన్ బూటియా అన్నారు. శనివారం మండలంలోని కృష్ణారావుపాలెం రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును ఆయన పరిశీలించారు. మద్యం, నగదు, మత్తు పదార్థాల రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలని, ప్రతి వాహనాన్ని నిశితంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ సహాయ వ్యయ పరిశీలకుడు పి.శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్



నూజివీడు: నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శనివారం ప్రశాంతంగా జరిగింది. స్థానిక ట్రిపుల్ ఐటీ ఏబీ-1లో ఫెసిలిటేషన్ సెంటర్‌కు ఎన్నికల డ్యూటీ ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొనసాగింది. 792 మందికి గాను తొలి రోజు 471 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి వై. భవానీశంకరి తెలిపారు. మిగిలిన వారు ఈనెల 5న తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు.

జగన్‌తోనే సంక్షేమ పథకాల కొనసాగింపు

- నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి మేకా ప్రతాప్ అప్పారావు
- గ్రామాలలో ముమ్మర ప్రచారం



చనుబండలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు

చాట్రాయి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వైఎస్సార్ సీపీ నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. చాట్రాయి మండలం సోమవరం, కొత్తగూడెం, యర్రవారిగూడెం, మర్లపాలెం, చనుబండ, సూరంపాలెం, కృష్ణారావుపాలెం గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతాప్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల సేవలను సత్వరమే అందించామని, వలంటీర్ల ద్వారా ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్లు ఇచ్చామని, వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశామని వివరించారు. 2014 మేనిఫెస్టోలో 600లకు పైగా హామీలు ఇచ్చిన చంద్రబాబు ఎన్నింటిని అమలు చేశారని ప్రశ్నించారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99శాతం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని చెప్పారు. ఓట్లు ఒక్కసారి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. మళ్లీ ప్రజలను మోసం చేయడానికి అమలుకు సాధ్యం కాని హామీలతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ వస్తున్నారని, వారి మాయమాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏపీ కో-ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఉప్పాల శోభన్‌బాబు, చల్లగుళ్ల జగన్‌మోహనరావు, విస్సంపల్లి జ్యోతి, ఎంపీటీసీ దార్ల సోనియానంద్, పార్టీ మండల నాయకులు మిద్దె బాలకృష్ణ, చెలికాని బాబ్జీ, చల్లగుళ్ల జగన్‌మోహనరావు, పుచ్చకాయల సుబ్బారెడ్డి, మోరంపూడి నాగేశ్వరరావు, జల్లేపల్లి పరమేశ్వరరావు, మద్ది రామయ్య, తిరునగరి శ్రీనివాసరావు, గుడ్డల శ్రీనివాసరావు, కారంగుల వాసు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

జూపూడి(ఇబ్రహీంపట్నం): జనరంజక పాలన అందించిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని వైఎస్సార్ సీపీ మండల కో-ఆర్డినేటర్ అమర్లపూడి కీర్తిసౌజన్య, ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు సోదరుడు సర్నాల వెంకటేష్ కోరారు. జూపూడి గ్రామంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరిగి నవరత్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. జగనన్న పాలన రామరాజ్యాన్ని తలపిస్తుందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కేశినేని నాని, సర్నాల తిరుపతిరావును గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ బొంత సాంబశివరావు, బాణావత్ బాలాజీ, దర్శి గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

- **ఇబ్రహీంపట్నం:** వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్ సీపీ పట్టణ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 13వ వార్డులో వైఎస్సార్ సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతి రావు కుమార్తె భవానీ, 14, 15వ వార్డుల్లో ఆయన కుమారుడు మణికంఠ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మరలా జగనన్న సంక్షేమ పాలన కోసం ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావును గెలిపించాలని కోరారు. జగనన్నతోనే రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు నిడుముక్కల శివశంకర రావు, నాయకులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండేవారిని ఆదరిద్దాం

సర్నాల నాగలక్ష్మి

మైలవరం: స్థానికుడు, ఎల్లవేళలా అందుబాటులో ఉండే వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావును ప్రతి ఒక్కరూ ఆదరించాలని తిరుపతిరావు సతీమణి సర్నాల నాగలక్ష్మి కోరారు. మైలవరం నారాయణ నగర్‌లో తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ నాగలక్ష్మి శనివారం ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఒక సామాన్యుడిని అసెంబ్లీకి పంపించాలని తపన పడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని చెప్పారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను గ్రామస్తులకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా సర్నాల తిరుపతిరావుకు, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్ (నాని)కి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గడప గడపకు ఎన్నికల ప్రచారం..

జి.కొండూరు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ జి.కొండూరులో సీనియర్ నాయకుడు వేములకొండ సాంబశివరావు ఆధ్వర్యంలో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ, సర్పంచ్ మండల అరుణ, కేడీసీసీ మాజీ వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు, సర్నాల తిరుపతిరావు తమ్ముడు సర్నాల స్వామి గడప గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం ఐదేళ్ల పాటు అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కొండపల్లిలో ముమ్మరంగా ప్రచారం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావును గెలిపించాలని కోరుతూ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వారిని గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు కుమారుడు సర్నాల మణికంత కోరారు.

ఆలయ హుండీ కానుకల లెక్కింపు

కాచవరం(ఇబ్రహీంపట్నం): కాచవరం రామలింగేశ్వరస్వామి ఆలయ హుండీ కానుకలు శనివారం లెక్కించారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎల్. సత్యవతి, సూపర్‌వైజర్ పి. లక్ష్మి పర్యవేక్షణలో జరిగిన లెక్కింపులో ఏడాది కాలానికి రూ. 58,959 నగదు స్వామి వారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించారు. ఆలయ అర్చకులు కంచిభొట్ల సుబ్రహ్మణ్యశర్మ, గ్రామ పెద్దలు డి.రవి, పి.నాగరాజు, శ్రీహరి, ఎ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎన్నికల వ్యయం నమోదు చేయండి

తిరువూరు: సాధారణ ఎన్నికల వ్యయ పరిశీలకుడు సౌరవ్ శర్మ శనివారం తిరువూరు మండలంలో పర్యటించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారంలో పెట్టే ఖర్చు వివరాలను ఎప్పటికపుడు గుర్తించి నమోదు చేయాలని అధికారులకు సూచించారు. తిరువూరు నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ లోవరాజు, ఎస్ఐ సత్యనారాయణ, ఇతర అధికారులకు పలు సూచనలిచ్చారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

జి.కొండూరు: తెలంగాణ రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం బాటిళ్లతో వస్తున్న వ్యక్తిని జి.కొండూరు మండల పరిధి గంగినేని స్టేట్ బోర్డర్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. జి.కొండూరు ఎస్ఐ షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ సున్నంపాడు గ్రామానికి చెందిన కలుగూరి శ్రీనివాసరావు, ఖమ్మంజిల్లా, కొత్తపాలెం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేసిన మద్యం బాటిళ్లతో తన ద్విచక్ర వాహనంపై జి.కొండూరు వైపు వస్తూ పట్టుబడ్డారని చెప్పారు. అతని నుంచి ద్విచక్ర వాహనంతో పాటు 50 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

పేదల ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ఆగిరిపల్లి దళితవాడలో ఎన్నికల ప్రచారం చేస్తున్న చంటి నాయన

ఆగిరిపల్లి: పేదల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకా ప్రతాప్ అప్పారావు తనయుడు మేకా వేణుగోపాల అప్పారావు (చంటి నాయన) కోరారు. శనివారం ఆయన పోతవరప్పాడు, ఆగిరిపల్లి దళితవాడలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సుపరిపాలనతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా మేకా వెంకట ప్రతాప్ అప్పారావును, ఎంపీగా సునీల్ కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, ఎంపీటీసీ సాధం గోపి, మాజీ ఎంపీటీసీ నక్కనబోయిన పండు, పీఏసీఎస్ డైరెక్టర్ అంజియ్య, బొబ్బర్ల సురేష్, కంబాల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

మోసగాళ్ల వలలో పడొద్దు

తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు

తిరువూరు: అధికార దాహంతో ఓటర్లను డబ్బులతో ప్రలోభాలకు గురిచేస్తున్న వ్యక్తులను నమ్మవద్దని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. తిరువూరు మండలం జీకొత్తూరు, గానుగపాడు, పల్లెర్లమూడి, చిక్కుళ్లగూడెం గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన తిరువూరును వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రమే అన్నివిధాలా అభివృద్ధి చేస్తుందని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, రైతులకు సాగు నీరందించేందుకు కృషి చేస్తామని స్వామిదాసు తెలిపారు. ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా ధ్యేయంగా జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్‌లో వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నానికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. స్థానిక పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతిరావు



నాగులూరులో ఓట్లు అభ్యర్థిస్తున్న తిరుపతిరావు

రెడ్డిగూడెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశానికి ఆదర్శంగా నిలిచారని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. నాగులూరు, కుదప, రుద్రవరం, రంగాపురం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అమలుకాని హామీలతో చంద్రబాబు మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని, వారి మాటలను నమ్మవద్దని చెప్పారు. మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా కేశినేని శ్రీనివాస్ (నాని)ని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి, జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, మండల కన్వీనర్ బలగాని తిరుపతిరావు, వైస్ ఎంపీపీ-2 పాటిబండ్ల శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు మజ్జిగ పంపిణీ



ముసునూరు: గోపవరం ఎస్‌బీఐ బ్రాంచ్ వద్ద పింఛన్ దారులు తమ నగదు విత్‌డ్రా చేసుకునేందుకు శనివారం బారులు తీరారు. ఎండకు నానా అవస్థలు పడ్డారు. బయట ఎండ, లోపల చెమట, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరయ్యారు. వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ కోన రమేష్ 40 మంది వృద్ధులు, వితంతువులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయండి

మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు



గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు కోరారు. గుంటుపల్లిలో జెడ్పీటీసీ అమర్లపూడి కీర్తిసౌజన్యతో కలిసి ఆయన పర్యటించారు. ఇటీవలి కాలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజల చెంతకు తీసుకెళ్లాలన్నారు. జగనన్న ప్రభుత్వంపై జనసేన, టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరారు. బొంత సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మైలవరం నియోజకవర్గం ప్రతిష్టాత్మకం

కర్ర హర్షవర్ధన్‌రెడ్డి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజవర్గాల్లో మైలవరం నియోజకవర్గం అత్యంత ప్రతిష్టాత్మకమైనదని నియోజకవర్గ పరిశీలకుడు కర్ర హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. కొండపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి మంచి మెజార్టీతో ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు గెలుపునకు కృషి చేయాలన్నారు. బూత్ కమిటీ, వైఎస్సార్ కుటుంబ సభ్యులు నవరత్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. పరిశీలకులు నాగిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు జోగి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. పరిశీలకులు శ్యామ్ సుందర్‌రెడ్డి, నాగిరెడ్డి, ముఖ్య నాయకులు మిక్కిలి శరభయ్య, మేడపాటి నాగిరెడ్డి, ఎండీ వాహెద్, గుంజా శ్రీనివాస్, ఎన్‌డీపీ, వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎన్నికల వ్యయం నమోదు చేయండి

తిరువూరు: సాధారణ ఎన్నికల వ్యయ పరిశీలకుడు సౌరవ్ శర్మ శనివారం తిరువూరు మండలంలో పర్యటించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారంలో పెట్టే ఖర్చు వివరాలను ఎప్పటికపుడు గుర్తించి నమోదు చేయాలని అధికారులకు సూచించారు. తిరువూరు నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ లోవరాజు, ఎస్ఐ సత్యనారాయణ, ఇతర అధికారులకు పలు సూచనలిచ్చారు.

విశ్వసనీయతకు మారుపేరు జగన్

- హామీలిచ్చి మోసం చేసే నైజం చంద్రబాబుది
- 99 శాతం హామీల అమలుతో జగన్ దేశానికే ఆదర్శం
- వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని
- విస్సన్నపేటలో స్వామిదాసుతో కలిసి విస్తృత ప్రచారం



విస్సన్నపేటలో కేశినేని నానిని, స్వామిదాసును గజమాలతో సత్కరించిన నాయకులు, అభిమానులు

విస్సన్నపేట: పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశ్వసనీయతకు మారుపేరుగా ప్రజల హృదయాల్లో నిలిచారని వైఎస్సార్ సీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. విస్సన్నపేట, తాతకుంట్ల, నరసాపురం, ములగలపాటివారి గూడెం, కలగర గ్రామాల్లో శనివారం ఆయన ప్రచార రథంపై వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేశినేని నాని మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రికార్డు సృష్టించారన్నారు. పేదల కోసం ఎన్నో పథకాలు అమలు చేశారని, నాణ్యమైన విద్యను అందించేందుకు నాడు- నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించారని, వైద్యాన్ని పేదలకు చేరువ చేశారని చెప్పారు. ప్రభుత్వ సేవలను వలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల గడప వద్దకే తీసుకువచ్చారన్నారు. ప్రజలకు ఇంత మేలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబు మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని చెప్పారు. గతంలో వలంటీర్లు గోనె సంచులు మోయడానికా అన్న చంద్రబాబు ఇప్పుడు వలంటీర్లకు రూ.10 వేలు ఇస్తానని కల్లబొల్లి కబుర్లు చెబుతారని, ఆయన మాటలను ప్రజలు నమ్మరని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు మాట్లాడుతూ ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనడం చూస్తే ఇది ఎన్నికల ప్రచారం లాగా లేదు.. విజయోత్సవ ర్యాలీలాగా ఉందని చెప్పారు. గత ఐదేళ్లలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఎంపీగా కేశినేని నానికి, ఎమ్మెల్యేగా తనకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండేవారిని ఆదరిద్దాం

సర్నాల నాగలక్ష్మి



నారాయణనగర్‌లో కరపత్రాలు అందజేస్తున్న సర్నాల నాగలక్ష్మి

మైలవరం: స్థానికుడు, ఎల్లవేళలా అందుబాటులో ఉండే వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావును ప్రతి ఒక్కరూ ఆదరించాలని తిరుపతిరావు సతీమణి సర్నాల నాగలక్ష్మి కోరారు. మైలవరం నారాయణ నగర్‌లో తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ నాగలక్ష్మి శనివారం ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఒక సామాన్యుడిని అసెంబ్లీకి పంపించాలని తపన పడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని చెప్పారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను గ్రామస్తులకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా సర్నాల తిరుపతిరావుకు, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్ (నాని)కి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

గడప గడపకు ఎన్నికల ప్రచారం..

జి.కొండూరు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ జి.కొండూరులో సీనియర్ నాయకుడు వేములకొండ సాంబశివరావు ఆధ్వర్యంలో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ, సర్పంచ్ మండల అరుణ, కేడీసీసీ మాజీ వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు, సర్నాల తిరుపతిరావు తమ్ముడు సర్నాల స్వామి గడప గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం ఐదేళ్ల పాటు అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కొండపల్లిలో ముమ్మరంగా ప్రచారం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావును గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వారిని గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు కుమారుడు సర్నాల మణికంఠ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ విజయంతోనే మరలా సంక్షేమ అభివృద్ధి పాలన ప్రజలకు చేరువవుతుందన్నారు. వార్డు కౌన్సిలర్‌లు గుంజా శ్రీనివాస్, మొగిలి దయా, నాగరాజకుమారి, నాయకులు మిక్కిలి శరభయ్య, పోరంకి శ్రీనివాసరాజు, ఎంఏ బేగ్, ఆనంద్ పాల్గొన్నారు.

ఆలయ హుండీ కానుకలు లెక్కింపు

కాచవరం(ఇబ్రహీంపట్నం): కాచవరం రామలింగేశ్వరస్వామి ఆలయ హుండీ కానుకలు శనివారం లెక్కించారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎల్. సత్యవతి, సూపర్‌వైజర్ పి. లక్ష్మి పర్యవేక్షణలో జరిగిన లెక్కింపులో ఏడాది కాలానికి రూ. 58,959 నగదు స్వామి వారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించారు. ఆలయ అర్చకులు కంచిభొట్ల సుబ్రహ్మణ్యశర్మ, గ్రామ పెద్దలు డి.రవి, పి. నాగరాజు, శ్రీహరి, ఎ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

4, 6 తేదీలలో పోస్టల్ బ్యాలెట్

మైలవరం: ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఈనెల 4, 6 తేదీలలో మైలవరం డాక్టర్ లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశామని మైలవరం నియోజకవర్గ ఎన్నికల అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. సంపత్‌కుమార్ శనివారం తెలిపారు. మైలవరం తహసీల్దార్ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ 4, 6 తేదీలలో ఉదయం 9.30 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం ఉందన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగం

తిరువూరు: ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులు శనివారం తిరువూరులో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాల్లో 1,762 మంది ఉద్యోగులకు గాను 507 మంది తొలి రోజు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 5,6 తేదీల్లో కూడా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కొనసాగుతుందని రిటర్నింగ్ అధికారి మాధవి తెలిపారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

జి.కొండూరు: తెలంగాణ రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం బాటిళ్లతో వస్తున్న వ్యక్తిని జి.కొండూరు మండల పరిధి గంగినేని స్టేట్ బోర్డర్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. జి.కొండూరు ఎస్ఐ షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ సున్నంపాడు గ్రామానికి చెందిన కలుగూరి శ్రీనివాసరావు, ఖమ్మంజిల్లా, కొత్తపాలెం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేసిన మద్యం బాటిళ్లతో తన ద్విచక్ర వాహనంపై జి.కొండూరు వైపు వస్తూ పట్టుబడ్డారని చెప్పారు. అతని నుంచి ద్విచక్ర వాహనంతో పాటు 50 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

మోసగాళ్ల వలలో పడొద్దు

తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు

తిరువూరు: అధికార దాహంతో ఓటర్లను డబ్బులతో ప్రలోభాలకు గురిచేస్తున్న వ్యక్తులను నమ్మవద్దని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. తిరువూరు మండలం జీకొత్తూరు, గానుగపాడు, పల్లెర్లమూడి, చిక్కుళ్లగూడెం గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన తిరువూరును వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రమే అన్ని విధాలా అభివృద్ధి చేస్తుందని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, రైతులకు సాగు నీరందించేందుకు కృషి చేస్తామని స్వామిదాసు తెలిపారు. ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా ధ్యేయంగా జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్‌లో వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నానికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. స్థానిక పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతిరావు



నాగులూరులో ఓట్లు అభ్యర్థిస్తున్న తిరుపతిరావు

రెడ్డిగూడెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశానికి ఆదర్శంగా నిలిచారని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. నాగులూరు, కుదప, రుద్రవరం, రంగాపురం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అమలుకాని హామీలతో చంద్రబాబు మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని, వారి మాటలను నమ్మవద్దని చెప్పారు. మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా కేశినేని శ్రీనివాస్ (నాని)ని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి, జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, మండల కన్వీనర్ బలగాని తిరుపతిరావు, వైస్ ఎంపీపీ-2 పాటిబండ్ల శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

జూపూడి(ఇబ్రహీంపట్నం): జనరంజక పాలన అందించిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని వైఎస్సార్ సీపీ మండల కో-ఆర్డినేటర్ అమర్లపూడి కీర్తిసౌజన్య, ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు సోదరుడు సర్నాల వెంకటేష్ కోరారు. జూపూడి గ్రామంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరిగి నవరత్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కేశినేని నాని, సర్నాల తిరుపతిరావును గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ బొంత సాంబశివరావు, బాణావత్ బాలాజీ, దర్శి గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

- **ఇబ్రహీంపట్నం:** వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్ సీపీ పట్టణ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 13వ వార్డులో వైఎస్సార్ సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు కుమార్తె భవానీ, 14, 15వ వార్డుల్లో ఆయన కుమారుడు మణికంఠ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావును గెలిపించాలని కోరారు. జగనన్నతోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు నిడుముక్కల శివశంకరరావు, నాయకులు పాల్గొన్నారు.

నేడు లక్ష మల్లెలతో అర్చన

తిరువూరు: స్థానిక వేంకటాచలస్వామి దేవస్థానంలో ఆదివారం స్వామి వారికి లక్ష మల్లెలతో విశేషార్చన నిర్వహిస్తామని ఆలయ అర్చకులు దేవయాజనం వేణుగోపాలాచార్యులు తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు పూజా కార్యక్రమం ప్రారంభమవుతుందని, భక్తులు పూజాద్రవ్యాలు, మల్లెలు తీసుకురావచ్చని చెప్పారు.

నేడు స్వామిదాసు ఎన్నికల ప్రచారం

తిరువూరు: వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు ఆదివారం తిరువూరు పట్టణంలోని 18వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ తెలిపారు. చీరాల సెంటర్ నుంచి వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని చెప్పారు. ఉదయం 6 గంటలకు ప్రచారం ప్రారంభమవుతుందని, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.